కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 09 జనవరి 2024 | 11పేజీలు

# రాజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

సూర్య వేములవాడ



(వివరాలు 2లో)




# ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ సంస్థపై చర్యలేవి

- సూర్య కథనంతో బలవంతంగా కదిలిన అధికార యంత్రాంగం
- కొనసా...గుతున్న విచారణ
- అధికారులు కాంట్రాక్టర్‌తో కుమ్మక్కు అయినట్టు అనుమానాలు

సూర్య జగిత్యాల

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ సంస్థ కార్మికుల శ్రమ దోపిడీ చేస్తుందని ఈ నెల 4న సూర్య దినపత్రికలో "ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికుల శ్రమదోపిడి" శీర్షికన కథనం ప్రచురితం అయింది. ఈ కథనం జిల్లా వ్యాప్తంగా చర్చానీయంశంగా మారగా అధికారులు బలవంతంగా కదిలి విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్మికులకు అన్యాయం జరుగుతుందని వారి శ్రమ దోచుకుంటున్నారని ఆ కథనంలో క్లుప్తంగా వివరించగా కార్మిక సంఘాల నాయకులు సైతం కార్మికుల శ్రమ దోపిడీని ఖండించారు. వారికి నిబంధనల మేరకు జీతాలు చెల్లించకపోతే ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపడుతాం అని హెచ్చరించారు. అయినప్పటికీ అధికారులు సంబంధిత సెక్యూరిటీ సంస్థపై చర్యలకు వెనుకాడుత ుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. కాగా జగిత్యాల పాత బస్టాండ్ లోని ప్రభుత్వ ఆసుపత్రి, ధరూర్ క్యాంపులోని మాతా శిశువు ఆసుపత్రిలో 147 మంది పేషంట్ కేర్, సెక్యూరిటీ, శానిటేషన్ వర్కర్లు ఉన్నట్టు రికార్డుల్లో చూపుతున్న సెక్యూరిటీ సంస్థ 140 లోపే సిబ్బందిని నియమించి మిగతా డబ్బులు తమ ఖాతాలో వేసుకుంటున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తక్షణం స్పందించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం వెనక ఆంతర్యం ఏమిటో అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. మరోవైపు ప్రతి నెలా జీతాల చెల్లింపు అనుమానమే అని తెలుస్తోంది.

2లో

## సమ్మక్క సారలమ్మ జాతరకు పకడ్బంది ఏర్పాట్లు చేపట్టాలి

- ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జాతర
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

జిల్లాలో నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర కొరకు పకడ్బందీ ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జిల్లాలో 16 చోట్ల సమక్క సారలమ్మ జాతర జరగనుందని, అందులో రేకుర్తి, కేశవపట్నం మరియు హుజురాబాద్ లలో పెద్దఎత్తున జాతర జరుగుతుందని పేర్కొన్నారు. జాతర కొరకు చేపట్టాల్సిన పనులపై ప్రణాళికలను రూపొందించుకొని ముందస్తుగానే పనులను (మిగతా 2లో)



## సిఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి

రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

వానాకాలం, యాసంగి 2022-23, మిల్లర్లు వారికి కేటాయించిన రోజు వారి లక్ష్యాలను మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ డా.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో ప్రజా పాలన ధరకాస్తుల





కంప్యూటరీకరణ, కష్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం , యాసంగి,పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, పౌర సరఫరాల కమిషనర్ డిఎస్ చౌహాన్‌లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వానాకాలం, యాసంగి 22-23, మిల్లర్లు వారికి కేటాయించిన రోజు (మిగతా 2లో)

## ముంపు గ్రామాలలోని ప్రజల జీవనోపాధికి కుటీర పరిశ్రమల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలి

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సూర్య, రాజన్న సిరిసిల్ల.

2లో



# వన్ టౌన్ ఎదురుగా ఉండే తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ

## - మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్నటువంటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని తొలగించిన తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ ఉందో ఎవరికి అంతుపట్టడం లేదని మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ప్రశ్నించారు. కరీంనగర్ తారక హెుటల్ లో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రతి ఉద్యమకారుడు తెలంగాణ తల్లికి దండ వేసి దండం పెట్టుకున్న తర్వాతనే ఉద్యమంలో భాగస్వాములు అయ్యాడు.స్వయంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అదినేత కేసీఆర్ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి ఏర్పాటు చేసినటువంటి తెలంగాణ తల్లి విగ్రహం అది. కరీంనగర్ నగరంలో ఎక్కడ ఉందో ఆంధ్ర అధికారులు ఎక్కడ దాచిపెట్టినారో సమాధానం చెప్పాలి అని అన్నారు.తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు గౌరవ మాజీ పార్లమెంట్ సభ్యులు చొక్కా రావు విగ్రహం కూడ అక్కడే ఉండేది.కానీ చుక్కారావు గారి విగ్రహం మాత్రం అనామకంగా మున్సిపల్ వాటర్ ట్యాంక్ లో పెట్టడం జరిగింది. మరి అదే తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడుందో



ఇప్పటికీ అంతు చిక్కడం లేదు.ఈ ఆంధ్ర అధికారులకు తెలంగాణ తల్లి విగ్రహం అంటే వారికి గౌరవం లేదని అన్నారు.ఒకేరోజు పనుల ప్రారంభించిన ఇందిరా గాంధీ విగ్రహం తెలంగాణ చౌక్ లో ప్రారంభమైంది. అదే రోజు పనులు ప్రారంభించిన తెలంగాణ తల్లి విగ్రహం పనులు ఎందుకు పూర్తి అవడం లేదు.దీనిలో ఎవరి కుట్ర ఉంది కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ కుట్రలు ఏమైనా ఇందులో ఉన్నాయా అధికారులు సమాధానం చెప్పాలని అన్నారు.తెలంగాణ తల్లి విగ్రహం అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల మనోభావాలకు సంబంధించినటువంటి విషయం. తెలంగాణ ఉద్యమానికి ఆయువు పట్టు అయిన కరీంనగర్ నగరంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టకుండా జాప్యం చేయడం అంటే ఉద్యమకారుల మనోభావాలను దెబ్బతీయ్యడమే అని అన్నారు.ఇప్పటికైనా అధికారులు త్వరగా తెలంగాణ తల్లి విగ్రహ పనులను పూర్తి చేయండి ఆ విగ్రహాన్ని అక్కడే ఏర్పాటు చేయండి. లేదంటే తెలంగాణ ఉద్యమకారులతో కలిసి మేమే స్వయంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటాం. జిల్లా కలెక్టర్ దీన్ని దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది.అధికారులు చేస్తున్నటువంటి తప్పిదాలపైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆంధ్ర అధికారి పైన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా పాలన అధికారి గారిని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు.అధికారులు కనుక తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో స్పందించకుంటే తెలంగాణ ఉద్యమకారులతో కలిసి త్వరలోనే అదే స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని నెలకొల్పి తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవాన్ని నిలబెడతానని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి, మేకల చంద్రశేఖర్ యాదవ్, తివారి, తూల భాస్కరరావు, జయంత్ తదితరాలు పాల్గొన్నారు.

# మధ్యప్రదేశ్ మాజీ సీఎం కరీంనగర్ పర్యటన నేడు

## - బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం, వికసిత్ సంకల్ప భారత్ ముగింపు సమావేశంలో పాల్గొనడానికి మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం కరీంనగర్ కు రానున్నారని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు కరీంనగర్లోని వి పార్కులో కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని మండల అధ్యక్షులు, ఆ పై స్థాయి నాయకులతో జరిగే విస్తృత సమావేశంలో ఆయన పాల్గొంటారని తెలిపారు. అనంతరం మానకొండూరు మండలం కొండపలకలలో సాయంత్రం నాలుగు గంటలకు జరిగే వికసిత్ సంకల్ప్ భారత్ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. అలాగే కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు వేములవాడ రూరల్ లో జరిగే వికసిత్ సంకల్ప్ భారత్ ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

# జాతీయ స్థాయి హాకీ పోటీలకు అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థి ఎంపిక

**సూర్య,కరీంనగర్ రూరల్**



జాతీయ స్థాయి హాకీ పోటీలకు అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థి ఎంపికైనట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా? వి. నరేందర్ రెడ్డి తెలిపారు,సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినీ చైర్మన్ నరేందర్ రెడ్డి అభినందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనడం ద్వారా ఖ్యాతి లభిస్తుందని పోటీ పరీక్షలకు ఎంతగానో ఉపకరిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి అన్నారు,.ఇటీవల కాలంలో హైద్రాబాద్లోని జిమ్ఖ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ వారు నిర్వహించినటువంటి జాతీయ స్థాయి ఎంపిక పోటీలలో పాఠశాలకు చెందినటువంటి ఎ. కృతిక్ పటేల్, 4వ తరగతి, అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడమే కాకుండా త్వరలో రాజస్థాన్లో నిర్వహింపబడే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో డిపో అభివృద్ధికి కృషి

## - డిఎం శ్రీకాంత్

**సూర్య, హుజురాబాద్**



కార్మికుల ఉద్యోగుల సహకారంతో డిపో అభివృద్ధికి కృషి చేస్తానని హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ సామల శ్రీకాంత్ అన్నారు. సోమవారం బస్ డిపోలో ఆయనను పలువురు ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ ఆర్టీసీ డిపో ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం అందరి సహకారం తీసుకుంటారని అన్నారు. హుజురాబాద్ డిపోలో 64 బస్సులు ఉన్నాయని, హుజురాబాద్ డిపో పరిధిలో 34 రూట్లు ఉండగా 24 వేల కిలోమీటర్లు బస్సులు తిరుగుతాయని అన్నారు. అక్టోబర్ నెలలో హుజురాబాద్ డిపోకు 27 లక్షల నష్టం రాగా నవంబర్ నెలలో 30 లక్షల నష్టం వచ్చిందని ఆయన తెలిపారు. కాగా నవంబర్ వరకు యావరేజ్ గా చూస్తే మాత్రం 41 లక్షలు లాభం వచ్చిందని ఆయన తెలిపారు. హుజురాబాద్ డిపో ఒక్క రోజు కు 12 లక్షల ఆదాయం వస్తుందని, డిపో బస్సుల ద్వారా 25వేల మంది ప్రయాణికులను జార కొడుతుందని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య భారీగా పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు టీఎస్ సింగ్, సాగర్, సాధుల కిషోర్, పలువురు కండక్టర్లు, డ్రైవర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పి.జి. కళాశాల విద్యార్థినుల ప్రతిభ.

**సూర్య,కరీంనగర్ రూరల్**



గత శనివారం హైద్రాబాద్ లోని శివ శివాని ఇనిస్టుస్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ నిర్వహించిన స్టేట్ లెవెల్ మేనేజ్మెంట్ మీట్ సమన్వయ్ 2024లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను స్థానిక అల్ఫోర్స్ మహిళా డిగ్రీ పి.జి. కళాశాల విద్యార్థినులు గెలుచుకున్నారు, సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి అభినందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతవారం 5వ, 6వ తేదీలలో రెండురోజుల పాటు వివిధ అంశాలలో జరిగిన పోటీలలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు అడ్వెంచర్స్, బిజినెస్ క్విజ్, ర్యాపిడ్ ఫైర్ తదితర అంశాలలో ప్రతిభ కనబరచారని, దీనితో పాటు ఓవరాల్ చాంఫియన్షిప్ తో పాటు క్యాష్ ప్రైజ్ గెలుచుకొన్నారని తెలిపారు. చదువుతో పాటుగా వివిధ అంశాలలో శిక్షణ, నైపుణ్యాలను మెరుగు దిద్దేలా తమ భోదన ఉంటుందని, మేనేజ్మెంట్ ఫెస్ట వలన విద్యార్థులలో నిర్వహణ సామర్థ్యాలు, నాయకత్వ లక్షణాలులలో పాటు సమన్వయం పెరుగుదలకు దోహదపడుతాయని తెలిపారు. ఈ వేడుకలలో హీలియం బెలూన్న గాలిలో ఎగురవేసి కేక్ కట్ చేసి అభినందించారు,ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్, డా. బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖరెడ్డి, మెనేజ్మెంట్ విభాగం అధ్యాపకులు జి.శ్రీనివాస్, యు.స్వప్న మరియు కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో 41 రోజుల దీక్షల అనంతరం స్థానిక నర్సింగాపూర్ శ్రీ ఉమామహేశ్వర హరి హర క్షేత్రం శివాలయంలో అయ్యప్ప స్వాములు గురు స్వాముల జానకి రామయ్య, ఫణిందర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు ఇరుముడి కట్టారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకలు అందజేశారు. అయ్యప్ప స్వాములు శబరికి తరలి వెళ్తుండగా గ్రామ ప్రజలు సాగనంపారు. అనంతరం ప్రత్యేక వాహనాలలో శబరికి అయ్యప్ప స్వాములు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఉయ్యాల చంద్రమౌళి, గంగాడి ప్రకాష్ రెడ్డి, రామగిరి సంపత్, మద్దుల సంపత్, బుర్ర సాయి, వంగల వెంకటరెడ్డి, సింగిరెడ్డి రాజిరెడ్డి, అశోక్, కిషన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవి యాదవ్, కోమల్ రెడ్డి, మహిళలు, అయ్యప్ప భక్తులు ఉన్నారు.



# ప్రజావాణి కార్యక్రమానికి 184 ఫిర్యాదులు

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలో ప్రజాసమస్యల పరిష్కారం దిశగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 184 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పితి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 184 మంది నుండి ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సమస్యల పరిష్కారం కొరుతూ వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటు, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 184 ఫిర్యాదులను స్వీకరించగా అందులో కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయానికి 19, కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 16, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 11 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 138 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కమార్, కరీంనగర్ ఆర్డిఓ కె. మహేష్, కలెక్టరేట్ ఎఓ సుధాకర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహాత్మనగర్ లో ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ గ్రామంలో ప్రతి ఇంటికి అయోధ్య రాముని అక్షింతలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని బిజెపి నాయకులు, కార్యకర్తలు సోమవారం ప్రారంభించారు. గ్రామంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు



నిర్వహించి ఇంటింటికి అక్షింతలు వితరణ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. అయోధ్య రామ మందిరం నిర్మాణం కోసం ఎంతోమంది త్యాగాలు చేశారని, నాడు కర సేవలో పాల్గొనే భాగ్యం లేకపోయినా నేడు అయోధ్య రాముని అక్షింతల పంపిణీ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నామని శ్రీనివాస్ తెలిపారు. 500 ఏళ్ల హిందువుల కల నెరవేరుతుందని, ఈనెల 22న అయోధ్య రామ మందిర ప్రారంభంతో మళ్లీ రామరాజ్యం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి



రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జక్కని శ్రీవాణి రవీందర్, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, చింతం శ్రీనివాస్ రెడ్డి,అల్లాడి రఘునాథరావు, గూడ తిరుపతి, అంజిరెడ్డి ,సాయి, అక్షయ్, సాయిచంద్, నవీన్,అశోక్ రెడ్డి,ప్రేమలత, విజయ, సంధ్య, స్వాతి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీ రాములవారి అక్షింతలు స్వీకరించడం పూర్వజన్మ సుకృతం

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా బోగ శ్రావణి

**సూర్య జగిత్యాల**

అయోధ్య శ్రీ రాముల వారి అక్షింతలు స్వీకరించడం పూర్వ జన్మ సుకృతం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా బోగ శ్రావణి అన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సోమవారం జగిత్యాల పట్టణంలోని కృష్ణా నగర్ బస్తీలో భక్త మార్కండేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయోధ్య శ్రీ రాములవారి పూజిత అక్షింతలను గడపగడపకు వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న హిందువులు మాత్రమే కాకుండా ప్రపంచ నలుమూలల్లో ఉన్న హిందువుల అందరి 500 సంవత్సరాల నాటి కల నెరవేరబోతున్న శుభ



తరుణం ఈనెల 22వ తేదీ రోజు అయోధ్య శ్రీ రాముల వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం జరగబోతున్నదన్నారు. అయోధ్య శ్రీ రాముల వారి జన్మభూమిలో శ్రీ బాల రాముడు కొలువు దీరబోతున్నారు ఈ సందర్భంగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు అయోధ్య సీతారాముల పూజిత అక్షింతలను ఆశీర్వాదాలు రూపంలో దేశంలోని ప్రతి ఒక్కరికి అందించే విధంగా ప్రతి ఒక్క ఇంటికి చేరాలనే ఉద్దేశంతో అయోధ్య శ్రీరాముల పూజిత అక్షింతలు గడపగడపకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. శ్రీరాముడి ఆశీర్వాదంగా వచ్చినది పూజిత అక్షింతలను మన ఇంటిలోని పూజ మందిరంలో ఉంచి జనవరి 22వ తేదీ వరకు పూజించి వాటిని ఆరోజు మనం వాటిని ఆశీర్వాదంగా తీసుకొని ఆరోజు ప్రతి ఇంటిలో దీప ప్రమిదలను వెలిగించి శ్రీ రామనామం జపం చేయవలసిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యులు కృష్ణానగర్ బస్తి మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.




## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల మున్సిపల్ పరిధిలో సోమవారం నాడు బీజేపీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర 26,27వ వార్డులలో కేంద్ర ప్రభుత్వ పథకాలు, అయుష్మాన్ భారత్,పీఎం విశ్వకర్మ యోజన,ముద్ర లోన్,కిసాన్ క్రెడిట్ కార్డు,ఉజ్వల గ్యాస్ సిలిండర్, పలు రకాల పథకాలకు దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు భింగి వెంకటేష్,అసెంబ్లీ కన్వీనర్ చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్,మాజీ పట్టణ అధ్యక్షులు చిరుమళ్ళ ధనుంజయ్, కౌన్సిలర్ మాడవేణి నరేష్, పీసరి నర్సయ్య,తిరుమల వాసు,ఇట్యాల నవీన్, బీజేవైఎం అధ్యక్షులు కలాల సాయిచంద్, గిన్నేల అశోక్, ఉరుమడ్ల నరేష్, ముల్క ఆంజనేయులు, గోపాల్, బీజేపీ,బీజేవైఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన - జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని కల్లూరు గ్రామంలో హేమ వాటర్ ప్లాంట్ ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట గంగాధర్ కల్లూరు గ్రామ ప్రజలకు నాణ్యమైన నీటిని అందించాలనె సంక ల్పంతో ముందుకు రావడం మంచి ఆలోచన అని అన్నారు. ఈ అవకాశం గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, స్వచ్ఛమైన నీటిని త్రాగడంతో ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం కల్లూరు మాజీ సర్పంచ్ చీటినేని రమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లూరు వెంకటేష్ జాయింట్ సెక్రెటరీ ఎండి రసూల్ వీరితోపాటు కాంగ్రెస్ నాయకులు తొగరి రమేష్ తోకరి చంద్రమౌళి మాదాపూర్ ఎంపీటీసీ సభ్యులు చేపూరి కృష్ణారెడ్డి లు పాల్గొన్నారు

## బీర్పూర్ శ్రీ లక్ష్మి నరసింహా స్వామిని దర్శించుకున్న హైదరాబాద్ ఎమ్మెల్యే

**సూర్య బీర్పూర్**



హైదరాబాద్ లోని అంబర్పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ బీర్పూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు పాద అభిషేకం, అర్చన చేసి స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యనిర్వహణా ధికారి సంకటాల శ్రీనివాస్ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. వారి వెంట ఆలయ సిబ్బంది, అర్చక బృందం, నాయకులు గోనె ప్రదీప్ రావు, రమణ రావు, నరేందర్ రావు, అనిల్ రావు, పాల్గొన్నారు

## సూర్య పత్రిక క్యాలండర్ ఆవిష్కరణ చేసిన తహసీల్దార్ రవికాంత్

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని తహసీల్దార్ కార్యాలయం లో సోమవారం రోజు తహసీల్దార్ రవికాంత్ సూర్య పత్రిక క్యాలండర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవికాంత్ మాట్లాడుతూ పత్రిక లు ప్రభుత్వానికీ ప్రజలకు మధ్య వారది గా ఉండాలి అని అన్నారు. సూర్య పత్రిక మండలం లో అనేక రోజుల నుండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ వంతు ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. భవిష్యత్ లో మరింత ఉత్సాహంగా పని చేయాలనీ కోరారు. ప్రజా సమస్యలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొచ్చి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పర్లపల్లి జ్యోతి, పలువురు మండల అదికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ ఎస్ వి ఆల్ఫోర్స్ టెక్నో స్కూల్లోముందస్తు సంక్రాంతి వేడుకలు

**మల్యాల సూర్య**



మల్యాల ఎక్స్ రోడ్ గల ఆల్ఫోర్స్ టెక్నో స్కూల్లో సోమవారం ముందస్తు మకర సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థ చైర్మన్ వి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ మహావిష్ణువు, గౌరీ మాత విగ్రహాలకు పూజ కార్యక్రమాలు నిర్వహించి వేడుకలను గొప్పగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పల్లె వాతావరణం ఉట్టిపడేలా ప్రాంగణంలో సంక్రాంతి వేడుకలను మహోత్సవంగా నిర్వహించడం చాలా శుభప్రదమని అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గృహాలన్నీ కూడా చాలా శోభాయ అనుమానంగా అలంకరించుకొని గౌరీమాతను భక్తిశ్రద్ధలతో పూజించుకొని ఇంటిలోనికి ఆహ్వానించి వేడుకలు చాలా గొప్పగా నిర్వహించుకోవాలని చెప్పారు రకరకాలైన పిండి వంటలు ను పెద్ద ఎత్తున చేసుకొని సోదర భావం ఉట్టిపడేలా ఒకరికి ఒకరు ఇచ్చిపుచ్చుకొని పండుగ వైభవాన్ని చూపుతారని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రాంగణాన్ని రంగురంగుల రిబ్బన్లతో మావిడాకులతో పూలతో చాలా చక్కగా ఆకర్షణీయంగా అలంకరించి మంగళ ప్రాధామయన శ్రీ గౌరీ మాత పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణంలో ఆనందోత్సవాల మధ్య కేరింతల మధ్య బొడ్డెమ్మ వచ్చిందమ్మా సిరి సంపదలు తెచ్చిందమ్మా అంటూ పాటలు పాడారు. అనంతరం విద్యార్థులు చేపట్టినటువంటి సంక్రాంతి పండుగ నాటిక చాలా ఆకర్షణీయంగా ఉంది. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు వివిధ రంగురంగుల సాంప్రదాయ దుస్తులలో రావడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు

## కాంగ్రెస్ జెండా కప్పి నివాళులర్పించిన జువ్వాడి

**సూర్య ఇబ్రహీంపట్నం**

మండలం లోని యామపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొమ్ముల తుక్కారెడ్డి సోమవారం మరణించగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు వారి గృహాన్ని సందర్శించి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారావు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ధైర్యం కోల్పోవద్దని చెప్పారు. కృష్ణారావు వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరు మహేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు అందే మారుతి , మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి, గడ్డం శంకర్, క్యాతం తిరుపతి, జీబు రాములు, కాగు దశరథం, ఎల్లలా శేఖర్ , మోకు దేవయ్య, జవుడి దేవరెడ్డి, దామెరశ్రీనివాస్ తదితరులు సందర్శించారు.



## వికలాంగుల సదరం శిబిరంలో ఎక్కువమందిని పరీక్షించాలి

### - జిల్లా కలెక్టర్ ను కలిసిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య- కోరుట్ల**



జిల్లాలో సదరం శిబిరం లో ఒక్క రోజు లో కేవలం 20మంది వికలాంగుల కె పరీక్షలు నిర్వహించడం వల్ల వికలాంగుల కు చాలా ఇబ్బంది అవుచున్నది అని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. సోమవారం ఈ విషయమై జిల్లా కేంద్రం లో కలెక్టర్ షేక్ యాష్మిన్ బాష ను కలిసి వినతి పత్రం అందచేసిన అనంతరం ఆయన మాట్లాడు చు రోజులో కేవలం 20మంది వికలాంగుల పేర్లు మాత్రమే నమోదు చేస్తున్న రని ఆలా కాకుండా రోజు లో కనీసం 150మంది వికలాంగుల కు పరీక్షలు నిర్వహించలని కలెక్టర్ ను కొరమామని అలాగే నియోజకవర్గం లోని ఇతర సమస్య లు కూడా కలెక్టర్ కు వివరించమని కృష్ణారావు తెలిపారు.

## శుచి, శుభ్రత పాటించాలి

**సూర్య,కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఏమనగా బస్టాండ్ ఇన్ గేట్ వద్ద ఉన్న లయన్స్ క్లబ్ మూత్రశాల యందు పరిశుభ్రతను పాటించాలని కొంతమంది మూత్రశాలలో మలవిసర్జన చేయడం వలన దీనిని అపరిశుభ్రంగా మారుస్తున్నారు. ఇలాంటి వారి పైన తెలంగాణ పురపాలక చట్టం 2019 ప్రకారం చట్టపరమైన చర్యలతో పాటు ఫైన్ విధించబడునని మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా శ్రీ సాంబశివ దేవస్థాన వార్షికోత్సవ వేడుకలు

### - 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించిన అడ్లూరి కాంతాకుమారి

**సూర్య ధర్మపురి**



మండలంలోని నేరెళ్ళ గ్రామంలోని శ్రీ సాంబశివ దేవస్థాన వార్షికోత్సవం ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా న్యాయవాది జాజాల రమేష్ రూపొందించిన శ్రీ సాంబశివ దేవస్థానం నూతన సంవత్సరం 2024 క్యాలెండర్, డైరిని వేదపండితులు శివప్రశాంత్ శాస్త్రి స్వామివారి సన్నిధిలో పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లురి లక్ష్మణ్ కుమార్ సతీమణి అడ్లురి కాంత కుమారి చేతుల మీదగా క్యాలెండర్ ఆవిష్కరించి భక్తులకు పంపిణీ చేశారు. స్వామి వారి సన్నిధిలో కాంతకుమారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కాంతాకుమారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కసారపు రాజగౌడ్, గోవిందుపల్లే సర్పంచి పురంశెట్టి రాజయ్య, ఎంపీటీసీ రెడ్డవేని సత్యం, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు కాశెట్టి మల్లేశం, బొంతల సత్యనారాయణ, సహకర సంఘం వైస్ చైర్మన్ శేర్ల రాజేశం, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ జంగిలి తిరుపతి, నేరెళ్ళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసరపు బాలగౌడ్, గోవిందుపల్లే అధ్యక్షుడు పురంశెట్టి మల్లేశం, అరబిందో పాఠశాల జాజాల రవీందర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గన్నారు.

# నాటి "బంగారు తల్లి" పథకమే నేటి"కళ్యాణ లక్ష్మి"పథకం.

## - త్వరలోనే "పసుపు కుంకుమ" పథకం ప్రారంభం- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన నాటి 'బంగారు తల్లి' పథకమే నేటి కల్యాణ లక్ష్మి పథకమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని తాహాసిల్దార్ కార్యాలయంలో తాహాసిల్దార్ జహెద్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరలోనే 'పసుపు కుంకుమ'పథకం ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందజేస్తామన్నారు .కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 31 మంది కళ్యాణ లక్ష్మి, ఒక్కరికి షాదీ ముబారక్ మొత్తం 32 మంది లబ్ధిదారులకు రూ 32 లక్షల 3 వేల 712 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం



మొదటిసారిగా తాహాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు తాహాసిల్దార్ జాహెద్ పాషా, కార్యాలయ సిబ్బంది తో కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. తాహాసిల్దార్ కార్యాలయ భవనం శిధిలావస్థకు చేరుకుందని, నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని తాహాసిల్దార్ జాహెద్ పాషా ఎమ్మెల్యేను కోరగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే నూతన తాహాసిల్దార్ నూతన భవన నిర్మాణం కోసం నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆడపిల్లల పెళ్లికి లక్ష రూపాయల సహాయంతోపాటు పసుపు కుంకుమల పథకం కింద తులం బంగారం త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అమలు చేస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడే బంగారు తల్లి పథకం కింద లబ్ధిదారులకు రూపాయలు యాభై వేలు అందజేసింది అన్నారు. ఆ పథకమే నేడు కళ్యాణ లక్ష్మి గా కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ఆరు గ్యారెంటీ పథకాలు దశలవారీగా అమలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష, తాహాసిల్దార్ జాహెద్ పాషా, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,డిప్యూటీ తాహాసిల్దార్ ధీరజ్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ఓరుగంటి కొమురయ్య గౌడ్, రావి సదానందం, గోనే శ్యామ్, కొనుకటి మల్లారెడ్డి, మంద వెంకన్న, ఆరెల్లి రమేష్, ఎండి ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## సూర్య పెద్దపల్లి



## సహకార సంఘం కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరిశీలించారు. సోమవారం పెద్ద పెల్లి ఎమ్మెల్యేగా విజయం సాధించి మొట్టమొదటిసారి కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. సొసైటీలోని సభ్యుల, కొనుగోలు ప్రక్రియ, రైతుల రుణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రంరెడ్డి, సీఈవో కొల్లేటి శ్రీనివాస్,డైరెక్టర్లు, సిబ్బంది శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మండల శాఖ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, డైరెక్టర్లు కొత్తూరి మొండయ్య, కేతిపల్లి నరసింహారెడ్డి, సీఈఓ కొల్లేటి శ్రీనివాస్ సిబ్బంది ఎరబాటి రవి, యాట శ్రావణ్, ఆరేల్లి శ్రీనివాస్ ,ముస్కు రాజు, బుషన వేన శ్రీనివాస్, రత్నం, మడికొండ ఆశ ఉన్నారు.

## మధ్యాహ్న భోజనం బియ్యం నేరుగా సరఫరా చేయాలి

### - అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



స్కూల్ పాయింట్ల వద్దకు నేరుగా మధ్యాహ్న భోజనం బియ్యం సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి పాఠశాలలకు బియ్యం సరఫరాపై సంబంధిత అధికారులు, స్టేజి 2 రవాణా కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుండి స్టేజ్ 2 రవాణా కాంట్రాక్టుల ద్వారా సరఫరా అయ్యే మధ్యాహ్న భోజన బియ్యం నేరుగా స్కూల్ పాయింట్ల వద్దకే రవాణా చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుండి రవాణా చేసే సమయంలో బియ్యం నాణ్యత ప్రమాణాలు తూకం సరి చూసుకోవాలని, అదే విధంగా మధ్యాహ్న భోజన నిర్వాహకులు బియ్యం దిగుమతి చేసుకునే ముందు బియ్యం నాణ్యత తూకం సరి చూసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డి.ఈ.ఓ. మాధవి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ పౌర సరఫరాల సంస్థ శ్రీకాంత్ రెడ్డి, ఎం.ఎల్.ఎస్ పాయింట్ ఇంచార్జీలు, స్టేజ్ 2 రవాణా కాంట్రాక్టర్లు, పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే అవార్డ్ గ్రహీత డాక్టర్ శరణ్యకి సన్మానం

**సూర్య సెంటినరీ కాలనీ**

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో 03-01-2024 నాడు హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించిన 193వ రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలలో భాగంగా వివిధ సేవారంగంలో సేవలందించిన మహిళలను సన్మానించడం జరిగింది . దానిలో భాగంగా పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య ని తెలంగాణ పంచాయతీ రాజ్ మంత్రి వర్యులు సీతక్క చేతుల మీదుగా సన్మానం అందుకోవడం జరిగింది. 2700 దరఖాస్తు లలో 60 మందిని సెలెక్ట్ చేస్తే అందులో కల్వచర్ల గ్రామానికి చెందిన డాక్టర్ శరణ్య కి రావడం చాలా సంతోషకరం అని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి కల్వచర్ల గ్రామానికి మంచి పేరు తేవాలని, మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని ,ప్రతిభ ఉన్న వారికి మా సపోర్ట్ ఎల్లపుడూ ఉంటుందని సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి అన్నారు. అనంతరం శాలువా తో సన్మానించి, జ్ఞాపికను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనవేని కుమార్,అసం తిరుపతి,మేకల మారుతి,మదశి కనుకయ్య,చింతిరెడ్డి సదారెడ్డి , రంగు రాజబాబు,పిడుగు సతీష్,తీగల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు సహాయం చేయడమే లైన్స్ క్లబ్ ఉద్దేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**



పేద ప్రజలకు సహాయం చేయడమే లైన్స్ క్లబ్ ల ఉద్దేశం అని లైన్ గవర్నర్ హనుమాన్ల రాజి రెడ్డి అన్నారు. సెంటినరీకాలనీ లోని ప్రగతి స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సెంటనరీ కాలనీ లైన్స్ క్లబ్ సభ్యులను కలిసి ఇంకా సేవలు మెరుగుగా చేయాలని అనేకమైన సేవలు లైన్స్ క్లబ్ సభ్యులు చేస్తున్నారని, రెండు ఉమ్మడి జిల్లాలో 105 క్లబ్బులు 3500 మంది సభ్యులు ఉన్నారని అన్నారు. ఒకరికి సహాయం చేసినప్పుడే మానవసేవే మాధవసేవ అవుతుందని, మన జీవితానికి ఒక ఆనందంగా ఉంటుందని అన్నారు. కరీంనగర్ లో స్కెనింగ్ సెంటర్ ఏర్పాటు చేశామని, అతి తక్కువ ధరలకే అక్కడ సేవలు అందిస్తున్నామని, పేద ప్రజలందరూ దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యం ఈ రోజు ఉచితంగా అందడం లేదు, కొనే పరిస్థితి లేదు అని లైన్స్ క్లబ్ సభ్యులందరం కలిసి ఈ యొక్క స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. లైన్స్ క్లబ్ సభ్యులు ఇంకా కొత్తవారిని పరిచయం చేయాలని లైన్స్ క్లబ్ సభ్యులను పెంచాల్సిన బాధ్యత కూడా మీ పైన ఉందని అన్నారు. ఉచిత కంటి పరీక్షలు, షుగర్, బిపి ఇలాంటి సేవలు ప్రజలకు అందించాలని క్యాంపులు ఇంకా ఎక్కువ నిర్వహించాలని అన్నారు. గవర్నర్ హనుమాన్ల రాజిరెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్, డైరెక్టర్లు గంట వెంకటరమణారెడ్డి, డాక్టర్ శరణ్య మారుతి, దొడ్ల శ్రీనివాస్, కళాధర్ రెడ్డి, తీగల శ్రీధర్, చంద్రమౌళి, మంద వెంకటరమణారెడ్డి, జువ్వాడి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్కల గద్దేల నిర్మాణం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలో కృష్ణానగర్ లో ( జోన్-1) రౌతు. శివ పటేల్ ఇంటి ఆవరణలో సోమవారం సమ్మక్క - సారక్క ల గద్దల నిర్మాణాలకు పూజలు నిర్వహించారు. త్వరలో సమ్మక్క - సారక్కల ఉత్సవాలు ప్రారంభమవుతున్న దృష్ట్యా, పూజారి అయిన శివ పటేల్ సొంత ఖర్చుతో వీటిని నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య, సర్పంచులు గంట పద్మ - వెంకటరమణారెడ్డి (కల్వచర్ల), పల్లె ప్రతిమ పీవీరావు (రత్నాపూర్), ఉప సర్పంచ్ వేముల కనకయ్య, వార్డ్ సభ్యులు తన్నీరు ప్రదీప్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహణ

**సూర్య మంథని**

మంథని మున్సిపల్ పరిధిలోని కూచిరాజపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు నాగెల్లి సమ్మక్క 9వ వర్ధంతి సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులు గోదావరిఖని లోని అమ్మ పరివార్ అనాధ మరియు వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, మిత్రులు మరియు ఆశ్రమ నిర్వాహకులు పాలుగొన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.సోమవార నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తో కలిసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 50కేజీ ల బియ్యం అందచేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామానికి చెందిన అరెళ్ల పొచం అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి 50 కేజీల బియ్యం అందచేశారు. తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు ధుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు 50 కేజీల బియ్యం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,మాజీ ఎంపీటీసీ వనం రామచంద్ర రావు, గ్రామ శాఖ అధ్యక్షులు తోగరి చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అడ్డురి శ్రీకాంత్ , అడ్డురి ప్రవీణ్ ,రామిండ్ల రాజేందర్, రామిండ్ల శేఖర్, ఈర్ల పవన్, అడ్డురి నవీన్ , అడ్డురి రాజు, అక్కపాక రమేష్, ఈర్ల నారాయణ,అసం పవన్ మరియు లద్నాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం భూమయ్య తల్లి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పెగడ కుమార్, వైద్య రాజేందర్, చుంచు లింగయ్య, చిందం సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం

## - పాల్గొన్న మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య, చొప్పదండి**

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ 9వ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారము రాత్రి హైదరాబాద్ శ్రీ వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో మహా పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మహా పడిపూజ మహోత్సవంలో భాగంగా 18 మంది దంపతుల అయ్యప్ప స్వామికి వెంకటేశ్వర శర్మ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామికి ఫల పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. మహా పడిపూజ మహోత్సవానికి హాజరైన కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ చొప్పదండి లోని



వెంకటేశ్వర మణికంఠ ఆలయ అభివృద్ధికి తన వంతుగా విరాళం అందజేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. వెంకటేశ్వర స్వామి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ మహోత్సవంలో వెంకటేశ్వర స్వామి చేసిన మంత్రాచరణలతో భక్తులు పులకరించిపోయారు. అయ్యప్ప స్వామి దీక్ష గొప్పతనం గురించి ఆయన వివరించిన సూక్తులతో భక్తులు మంత్రముగ్ధులయ్యారు. వెంకటేశ్వర మణికంఠ ఆలయ కమిటీ నూతనంగా నిర్వహించే అన్నదాన ట్రస్ట్ ఏర్పాటు కొరకు వెంకటేశ్వర శర్మ భక్తులను ప్రోత్సహించి 18 లక్షల పైగా విరాళాలు వచ్చేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ అయ్యప్ప ఆలయ వార్షికోత్సవ మహోత్సవాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన అయ్యప్ప స్వాములకు, దాతలకు భక్తులకు మహిళా సేవా సమితి సభ్యులకు భజన మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి ,మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ ,వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి ,మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి



సాంబయ్య ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్ ,మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి ,అర్చకులు చరణ్, ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, గౌరవాధ్యక్షుడు గొల్లపల్లి శ్రావణ్ కుమార్ ,కమిటీ సభ్యులు బొడిగె వెంకన్న, సింహాచలం హరికృష్ణ, మునిగాల సుధాకర్ గౌడ్, నలుమా చు రామకృష్ణ, కత్తి రమేష్ ,ఉసికె రాజశేఖర్ రెడ్డి ,దండే సత్యానందం, పోరండ్ల భాస్కర్, పోతురాజు, మేడి మల్లేశం ,మామిడాల నిరంజన్ ,ఏన్నం మునిందర్, పూసాల భూమేష్ పిట్టల సత్యం, పిట్టల మల్లేశం, సాయి చందు, సురేష్ వెల్మ విజయేందర్ రెడ్డి ర్రె కృష్ణ ,కనకం సాగర్ ఉలుగొత్తుల రవి, మధుకర్ ,కొత్తూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి

**సూర్య, చొప్పదండి**



సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో పెండింగ్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సంబోజి శేఖర్, ప్రధాన కార్యదర్శి సానాది వెంకటేష్, కోశాధికారి బూత్కూరి శంకర్ జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈమెకు సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో వారు కలెక్టర్ పమేలసత్పత్తిని కలసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాలలో గత ఆగస్టు నెల నుండి కోడిగుడ్లు, కిరాణము, కూరగాయలు, పండ్లు,మాంసము, శానిటేషన్ స్లీపింగ్ తదితర బిల్లులన్నీ పెండింగ్లో ఉన్నాయని తెలిపారు.దీంతో టెండర్ వేసిన నిర్వాహకులు ఇప్పటికే కొన్ని గురుకులాలలో వారు అందించే సరుకులను నిలుపుదల చేశారని అన్నారు, ఈ భారము ప్రిన్సిపాల్ ల మీద పడుతుందని కూరగాయలు సప్లై ఇప్పటికే కొన్ని గురుకులాలలో నిలిచిపోవడంతో కళాశాలల ప్రిన్సిపాల్ ను తెప్పిస్తున్నారని అన్నారు, నిరుపేద దళిత విద్యార్థులు ఈ గురుకులాలలో విద్యను అభ్యసిస్తున్నారని సంబంధిత టెండర్ల నిర్వాహకులు సరుకులు నిలుపుదల చేస్తే విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుందని ఆవేదన చెందారు.అలాగే చలికాలం తీవ్రస్థాయిలో చలి ఉంటుందని విద్యార్థులు చల్లటి నీటిలో స్నానం చేయాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.చల్లటి లీలతో స్నానం చేయడం వల్ల విద్యార్థులకు జలుబు జ్వరాలు లాంటివి వస్తున్నాయని కలెక్టర్కు వివరించారు. అధికారులు ప్రభుత్వము స్పందించి గురుకులాలకు పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించి విద్యార్థులకు వాటర్ హీటర్ ద్వారా గాని సోలార్ ద్వారా గాని వేడి నీటిని అందించేందుకు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గడపగడపకు శ్రీరాముల వారి అక్షింతలు

**సూర్య చిగురు మామిడి.....**



చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో అయోధ్య రాములవారి అక్షింతలు ప్రతి ఇంటికి చేరే విధంగా సభ్యులు నాలుగు జట్లుగా కలిసి గ్రామంలో పంచారు. చిన్నారులతో సీత, శ్రీరామ, లక్ష్మణ, ఆంజనేయ వేషధారణలతో హనుమాన్ దేవాలయం నుండి మొదలై శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం వరకు శోభాయాత్రగా వచ్చి మొట్టమొదటి అక్షింతలు , కరపత్రం, దేవాలయ ఫోటో సుందరగిరి గ్రామ ప్రజల ఇలవేల్పైన శ్రీవెంకటేశ్వర స్వామికి సమర్పించి తదుపరి గ్రామంలోని గడపగడపకు తిరుగుతూ రామనామ సంకీర్తన చేస్తూ శ్రీరాముని అక్షింతలను పంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ వార్డు మెంబర్ బుల్లి సుమలత సంపత్ శ్రీరామ జన్మభూమి సేవా తీర్థ ట్రస్ట్ మండల సంయోజక్ శ్రీరామోజ్ రాజకుమార్, జీల రాజు గ్రామ పెద్దలు చీకోటి రమణయ్య, చిట్టింపెల్లి కనకయ్య, హనుమాన్ భక్తులు పెసరి రాధాకృష్ణ, కంది రమేష్, శ్రీమూర్తి సమ్మయ్య, శరత్, కళాకారులు మెడబో యిన రాజయ్య ,గూళ్ళ కొమురయ్య, శ్రీరామోజు బ్రహ్మచారి, రాములు, పెసరి బాలయ్య, మహిళా మణులు తాళ్లపల్లి వసంత, కంది రమాదేవి, శ్రీరామోజు భాగ్యలక్ష్మి, లత, పత్తెం శ్రీలత,కక్కెర్ల స్వరూప వేషధారణలలో వరుణ్ , చిత్ర, సాయి కుమార్, సిద్దు భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లను నమ్మి పిల్లలను బడికి పంపితే

**- అంగన్వాడికి వచ్చే చిన్నపిల్లలను విడిచి అయోధ్య అక్షింతల ప్రచారంలో టీచర్ బిజీ**

**- అంగన్వాడీలో పిల్లల పట్ల అలసత్వం - ఆగ్రహం వ్యక్తం చేసిన పిల్లల తల్లిదండ్రులు**

**సూర్య ముత్తారం**

ముత్తారం మండలంలోని పోతారం గ్రామ అంగన్వాడి టీచర్ అలసత్వంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సమయానికి అంగన్వాడి కేంద్రం తెరవకుండా గ్రామాల్లో జరిగే అయోధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమంలో అక్షింతలు పంపిణీలో పాల్గొనడంపై చిన్నారుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లల కంటే ముందుగా టీచర్ వచ్చి సక్రమంగా పిల్లలను కూర్చోబెట్టి సరైన రీతిలో విద్యాబుద్ధులు నేర్పాల్సిందిపోయి 10:30 గంటల టైం దాటిన రాలేదని, ఎందుకు రాలేదు అని 10:30 గంటలకు వచ్చిన అంగన్వాడి ఆయాను అడగగా మేడం అయోధ్య నుండి వచ్చిన అక్షతలు పంపిణీ కార్యక్రమంలో ఉందని తెలపగా లీవ్ లో ఉన్నదా అని అంగన్వాడి సూపర్వైజర్ ను సంప్రదించగా లీవ్ లో లేదని, ఒక గంట పర్మిషన్ అడిగారని అన్నారు. దాంతో ఆగ్రహించిన విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల చుట్టూ చెత్తాచెదారం ఉండడం, పాములు, పురుగులు గట్రా తిరుగుతున్నాయని, పిల్లలు రోడ్డు మీదికి వస్తే వాహనాలు తాకి జరగరాని ప్రమాదాలేమైనా జరిగితే దానికి బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తుండగా అంగన్వాడీ టీచర్ 10:40 గంటలకి వచ్చారు. ఇదేంటి అని అంగన్వాడి టీచర్ ను అడగగా ఇదివరకే నేను సూపర్వైజర్ ను అడిగి ఒక గంట, సగం రోజు పర్మిషన్ తీసుకున్నానని అనడంతో మరి మాకు ఎందుకు సమాచారం ఇవ్వలేదు అని పిల్లల తల్లిదండ్రులు కోపోద్రిక్తులయ్యారు. ఇదే విషయంపై అంగన్వాడి సిడిపిఓ ను ఫోన్లో సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదని, జరగరానిది ఏదైనా తమ పిల్లలకు జరుగుతే దానికి బాధ్యులు సూపర్వైజరా?అంగన్వాడి టీచరా? లేక సిడిపిఓ నా అని ప్రశ్నించారు. ఇదంతా జరుగుతుండగా అంగన్వాడి టీచర్ భర్త అంగన్వాడికి వచ్చి పిల్లల తల్లిదండ్రులను పిలిచి బెదిరించాడని పిల్లల తల్లిదండ్రులు వాపోయారు తప్పు చేసేదీ వారే బెదిరింపులకు దిగేది వారేనని పై అధికారులు దీనికి సమాధానం చెప్పాలని, అంగన్వాడి టీచర్ బడిలో పిల్లలకు చదువు చెప్పాలి కానీ గ్రామంలో ప్రచారం చేయడం ఏందని అంగన్వాడికి వచ్చి పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ సంఘటనపై అధికారులు స్పందించి అంగన్వాడి టీచర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.



# అయోధ్య రామయ్య అక్షింతల పూజ, పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణం విద్యానగర్లోని శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం అయోధ్య రామయ్య అక్షింతల పూజ, పంపిణీ కార్యక్రమంలో వెస్ట్ జోన్ బిజెపి ఓబీసీ ఉపాధ్యక్షుడు అప్పాల శ్రీనివాస్ పాల్గొన్నారు. అయోధ్య రామ మందిరం నిర్మాణం కోసం నాటి కర సేవలో పాల్గొనక పోయిన నేడు శ్రీ అయోధ్య రామయ్య అక్షింతల పూజ, ఇంటింటికి అక్షింతల పంపిణీ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. 22న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవాన్ని ప్రతి ఒక్క హిందువు పండుగల జరుపుకోవాలని ఆకాంక్షించారు.



# ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించండి

## -ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా చూడాలి -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సూర్య-గోదావరిఖని:**

ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ సేవల నిమిత్తం వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించి, చట్ట పరిధిలో వారి సమస్యలు త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి రామ గుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు ప్రజావాణి కార్యక్రమం కోసం ప్రత్యేక రిజిస్టర్లు ఏర్పాటు చేసుకొని వాటిలో ప్రజల నుంచి వచ్చే దరఖాస్తుల వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఒక సమస్యపై దరఖాస్తు వచ్చిన తర్వాత మళ్లీ అదే సమస్యను పరిష్కరించాలంటూ రెండవసారి దరఖాస్తు రాకూడదని, ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని కచ్చితంగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు అందించే దరఖాస్తులో వారి సమస్య లకు పరిష్కారం చూపేందుకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో నేరుగా సంప్రదించే సమయంలో అధికారులు మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. ఒకే సమస్యపై ప్రజలు పలుమార్లు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరిగే అవకాశం లేకుండా చూడాలని సూచించారు. ఎన్టీపిసి ప్రాంతంలో ఉన్న ఫోర్ లైన్ రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్లు లేకపోవడం ద్వారా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని, కాశిపల్లి గ్రామం నుండి గౌతమి నగర్ వరకు రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ కొలిపాక సుజాత కలెక్టర్ ను కోరారు. మంథని మండలం బిట్టుపల్లి గ్రామానికి చెందిన బండారి అశోక్ సింగరేణి సంస్థకు చెందిన రామగుండం ఏరియా-3 అధికారులు తన వ్యవసాయ భూమి తీసుకున్నారని ఇందుకు పరిహారం చెల్లించాలని ప్రజావాణిలో కలెక్టర్ కు తన సమస్యలను వివరించగా వెంటనే ఇట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంథని రెవెన్యూ డివిజన్ అధికారికి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే రామగుండం పట్టణానికి చెందిన ప్రసాద్, ఎం.రమేష్ ఎన్.టి.పి.సి టౌన్ షిప్ నుండి నుంచి మేడిపల్లి సెంటర్ వరకు రోడ్డుకు మధ్యలో ఉన్న డివైడర్ లో కోనో కార్పస్ మొక్కలు ఉండడం ద్వారా వాటి ప్రభావం ప్రజల ఆరోగ్యం పై పడుతుందని వారు కలెక్టర్ దృష్టికి తీసుకో వచ్చారు. వెంటనే వాటి నీ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్, తహసిల్దార్ కుమార స్వామి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

## నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్రపోషిస్తాయి జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహాజన్ ఐపిఎస్...

**సూర్య తంగళ్లపల్లి**

తంగాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసీఆర్ నగర్ లో ఏర్పాటు చేసిన 11 సిసి కెమెరాలను %ఖజ=% నగర్ ప్రజలు, పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించి,కెమెరాలని ఏర్పాటు చేసినందుకు కాలనీ వాసులను అభినదించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... ఒక సీసీ కెమెరా 100 మంది పోలీస్ వారితో సమానం అని సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలను నియత్రించవచ్చు అన్నారు..పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి గ్రామంలో విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నేరాలను అదుపు చేయవచ్చుని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందని, ఒకవేళ దొంగతనం జరిగినా సిసి కెమెరాల ద్వారా వారిని గుర్తించి పెట్టుకోవచ్చని



చెప్పారు.నిఘా నేత్రల నీడ లో నేరాల నియంత్రణ పై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు. ప్రజల రక్షణ భద్రత గురించి పోలీసులు ఎల్లవేళలా పనిచేయడం జరుగుతుందన్నారు. సీసీ కెమెరాలు ఉంటే గ్రామంలలో, కాలనీ లలో ప్రజలకు రక్షణగా సెక్యూరిటీగా 24%శ%7 పనిచేస్తాయని తెలిపారు. ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి సిసి కెమెరాలను ఎంతోగానో ఉపయోగపడతాయ న్నారు. యువత అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, గంజాయికు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని,కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో లో స్థిరపడి తల్లి తండ్రులకు మంచి పెరు తీసుకరావ లన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. మహిళలకి,బాలికలకు ఎలాంటి ఇబ్బంది ఉన్న డయల్ 100 లేదా జిల్లా షీ టీమ్ ని సంప్రదించాలని షీ టీమ్ సిబ్బంది సివిల్ డ్రెస్ లలో రద్దీగాల ప్రాంతాల్లో, బస్టాండ్ ప్రాంతాల్లో, కళాశాల ల వద్ద నిఘా ఉంటుందని ఎవరైనా ఆకతాయిలు మహిళల పట్ల, బాలికల పట్ల అసభ్యకరంగా అదుపులోకి తీసుకొనే తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతు దన్నారు.ప్రతి ఒక్కరు విధిగా రోడ్ భద్రత నియమాలు పాటించి తమ విలువైన ప్రాణాలు కాపాడు కోవాలని అన్నారు,ప్రయాణం చేసే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ దరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సి.ఐ సదన్ కుమార్, ఎస్.ఐ వెంకటేశ్వర్లు, కాలనీ వాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి ఉత్సవాన్ని జయప్రదం చేయండి

**సూర్య బోయినపల్లి**



విద్యార్థులు, యువతకు ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ పిలుపునిచ్చారు. బోయినపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జర్నలిస్టు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం , స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఈనెల 12వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహించేందుకు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రయత్నం చేస్తున్నామని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మండలంలోని విద్యార్థిని విద్యార్థులు యువత పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బోయిన్ పల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు దేశంలో ఎంతోమందికి స్ఫూర్తినిచ్చిన మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానంద అని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి విద్యార్థులు యువత నిరంతరం తమ లక్ష్యాల దిశగా ముందుకు వెళ్లాలని తెలిపారు భారత దేశ సనాతన ధర్మాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎలుగెత్తి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తా మహానగరంలో జన్మించి ప్రపంచానికే తలమానికంగా ఎన్నో స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు ఇచ్చి ఎంతోమందికి స్ఫూర్తిదయకంగా నిలిచి భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు స్వామి వివేకనంద అని వారి యొక్క జయంతిని జరుపుకోవడం ప్రతి ఒక్క పౌరుడి ప్రాథమిక హక్కు అని అన్నారు .ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ప్రతి ఒక్కరిని కోరారు ఈ కార్యక్రమంలో ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి బోయిని వేణు యాదవ్ , ప్రతినిధులు ఎడపల్లి వంశీకృష్ణ, గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి రాములవారి అక్షింతలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

అయోధ్య రామ మందిర పునర్ ప్రారంభం సందర్భం గా అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు పంపించిన పూజిత అక్షింతలను సోమవారం రోజున పంపిణీ చేశారు. అయోధ్య రామ మందిర నిర్మాణం భారతీయుల మూడు దశాబ్దాల కల ఈనెల 22న నెరవేరబోతున్న సందర్భంగా అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో గడపగడప కు శ్రీరామ పూజిత అక్షింతల్ని పంపిణీ చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు పత్తి పాక వీధిలో కౌన్సిలర్ పత్తిపాక పద్మ ఆధ్వర్యంలో ఇంటింటికి అక్షింతల పంపిణీ చేపట్టారు.గడప గడపకు వెళ్లి అక్షింతలను అందిస్తూ భవ్యమైన రామ మందిర నిర్మాణం జరిగిందని ప్రతి ఒక్కరు ఈనెల 22న దీపావళి పండుగను నిర్వహించు కోవాలని పిలుపునిస్తూ అక్షింతలను పంపిణీ చేశారు.22న ఇంటిని అలంక రించుకొని ఐదు దీపాలను వెలిగించి ఇచ్చిన అక్షింతలను కుటుంబ సభ్యుల శిరస్సులపై చల్లుకోవాలని కౌన్సిలర్ పత్తిపాక పద్మ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కల్లూరి చందన,శోభారాణి, గంగాభవాని పాల్గొన్నారు.



## ఆన్ లైన్ లో ప్రజా పాలన దరఖాస్తులు నమోదు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలంలో ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తు సమాచారాన్ని అత్యంత జాగ్రత్తగా ఆదివారం ఆన్లైన్ లో డేటా ఎంట్రీ చేస్తున్నట్లు ఎంపీడీవో నల్ల రాజేందర్రెడ్డి తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా దరఖాస్తులోని అన్ని అంశాలను నమోదు చేస్తున్నామని ఈనెల 17 వరకు పూర్తిస్థాయిలో నమోదు. తాసిల్దార్ పుష్పలత ,ఎంపీడీవో నల్ల రాజేందర్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న ఆన్లైన్ దరఖాస్తు నమోదు. ఈ కార్యక్ర మంలో ఆనంద్, మల్లేశం, నరేందర్, అనిల్ ,శ్రీకాంత్, సుజాత, రజిత, మమత,భాగ్యలక్ష్మి,షబానా,స్వప్న ,లక్ష్మి ,అశోక్, తిరుపతి ,గౌతమ్ ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి

**- జిల్లా అదనపు కలెక్టర్లు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సకాలంలో స్పందించి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్లు పి. గౌతమి, ఎన్. ఖీమ్యా నాయక్ లు ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన 12 ఫిర్యాదులను, వినతులను ప్రజల నుంచి స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులకు స్పందించి ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజేయాలన్నారు.కార్యక్రమంలో ఆర్డీఓ లు ఆనంద్ కుమార్, మధుసూ ధన్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## నేడు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం రోజు ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పర్లపల్లి వేణుగోపాల్ అధ్యక్షతన నిర్వహించబడునని ఇట్టి సమావేశానికి బోయిన్పల్లి మండల మూలోని గ్రామాల అభివృద్ధి సమస్యలపై చర్చించుట జరుగునని ఎంపీడీవో నల్ల రాజేందర్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ

**సూర్య బోయినపల్లి**



ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తులు బోయినిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో వేగంగా కొనసాగుతున్నయి .ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ కార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్ ఎండి హుస్సేన్ ఆరిఫ్, గౌతమ్, ఆనంద్, నరేందర్ ,అంజలి , మల్లేశం, అనిల్, శ్రీకాంత్ మారుతి, అధికారుల పర్యవేక్షణలో ఎలాంటి తప్పులు లేకుండా ప్రజా పాలన దరఖాస్తులు ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నారు.




## నూతన నియామకం

**సూర్య బోయినపల్లి**



తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఆదేశాలతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ గా బోయినపల్లి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన గొర్రె కిషన్ నియమించినట్లు జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఆకునూరి బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. నియామక పత్రం ను బోయినపల్లి మండల నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా గొర్రె కిషన్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ,కాంగ్రెస్ నాయకులు కూస రవీందర్ ,సింగిల్ విండో చైర్మన్ వేసి రెడ్డి దుర్గారెడ్డి, వన్నెల రమణారెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నియామక పత్రం అందజేసిన వారిలో మానువాడ సర్పంచ్ రాముడి శ్రీనివాస్, సంధి సంపత్ కుమార్, లవన్ తదితరులు ఉన్నారు.

## కోరెం లో అయోధ్య రామయ్య అక్షింతల ఊరేగింపు

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రావు**

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల బోయిన్పల్లి మండలం కొరెం లో అయోధ్య నుండి వచ్చిన అక్షంతలు గ్రామంలో పంపిణీ చేయగా మంగళ హారతులతో మహిళలు స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్ రావు తో పాటు పలువురు గ్రామం లో భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా శ్రీరాములవారి అక్షింతలను ఉత్సవ విగ్రహాలతో ఇంటింటికి గడపగడపకు వెళ్లి పంపిణీ చేశారు. మహిళలు మంగళహారతులు పట్టుకొని కొబ్బరికాయలు కొడుతూ ఆ శ్రీరామచంద్ర ప్రభు అక్షింతలు తీసుకొని సంతోషాన్ని వ్యక్తం చేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా సింగిల్ విండో చైర్మన్ ఫోరం అధ్యక్షులు తీపి రెడ్డి కిషన్ రెడ్డి.

## రాజన్న సిరిసిల్ల జిల్లాకు ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆరు నెలల ప్రాక్టికల్ శిక్షణ కోసం 2022 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన అధికారి రాహుల్ రెడ్డిని కేటాయించారు. ఈ మేరకు సోమ వారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కు రాహుల్ రెడ్డి రిపోర్ట్ చేశారు. 2022 బ్యాచ్ తెలంగాణకు చెందిన రాహుల్ రెడ్డి బి.టెక్ పూర్తి చేసి సివిల్ సర్వీసెస్ ద్వారా తెలంగాణ క్యాడర్ ఐపిఎస్ కు ఎంపికయ్యారు.రాజన్న సిరిసి ల్ల జిల్లాలో ఆరు నెలల పాటు వివిధ విభాగాల్లో ప్రాక్టికల్ శిక్షణ పొందనున్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహి ంచారు. సిరిసిల్ల కలెక్టర్ కారా ్యలయం ముందు భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ అనుబంధ సంఘం ధర్నా చేపట్టారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లా డుతూ కార్మికుల సమస్యలపై ఇప్పటికి ఎన్నోసార్లు అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ ఏ ఒక్క సమస్యకు పరిష్కారం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందాలంటే లేబర్ కార్డు పొందాలని దీని కోసం ఆన్లైన్ సరిగా పనిచేయక నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి ప్రతినెల 5000 పెన్షన్ సౌకర్యం కల్పించాలని,ప్రమాదవశా త్తు మరణిస్తే 10 లక్షలు,సాధారణ మరణం పొందితే 5 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని అన్నారు.కార్మికుల అడ్డాల వద్ద విశ్రాంతి భవనాలు నెలకొల్పాలని కడారి రాములు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గాజుల పోశెట్టి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు,బొల్లె బాబు,రాజన్న,శీలం నరసయ్య పాల్గొన్నారు.

# కుల గణన చేపట్టాలి బీసీ సంక్షేమ సంఘం నాయకుల డిమాండ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లోగా బీసీ కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎన్నికలలోగా ప్రభుత్వం కులగణన చేపట్టాలని, బిసి ఉద్యో గులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పిం చాలని, పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి సభలలో 50% రిజర్వేషన్లు ఇచ్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29, 30 తేదీలలో "చలో ఢిల్లీ" ఆందోళన కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా తదితర రాష్ట్రాల నుంచి వేలాది మంది బీసీలు పాల్గొంటారని సంఘాల నేతలు ప్రకటించారు. పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టి చట్టసభలలో రిజర్వేషన్లు




కల్పించాలని తమ సంఘం ఆధ్వర్యంలో మూడు దశాబ్దాలలో పార్లమెంట్ ఎదుట 108 సార్లు ధర్నాలు చేపట్టడం, 66 సార్లు ప్రధానమంత్రిని కలిసి చర్చలు జరపడం జరిగిందని, వందలాది మంది పార్లమెంటు సభ్యులను, ప్రతిపక్ష నేతలను కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందని, కేంద్రానికి 18 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించామన్నారు. కేంద్రం కేవలం రెండు డిమాండ్లు జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంగబద్ధమైన హోదా, కేంద్ర ఓబిసి రిజర్వేషన్లను వర్గీకరించడానికి అంగీకరించి జీవోలు జారీ చేయడం జరిగిందని అన్నారు. ఇంకా అంగీకరించిన నాలుగు డిమాండ్లలో రెండు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, కేంద్ర బడ్జెట్ లో బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, పూర్తిస్థాయి ఫీజులు రీయింబర్స్మెంట్ పరిష్కారం కాలేదన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అయితే బీసీ కులగణన, పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెడతామని ప్రకటించే పార్టీకే బీసీల మద్దతు ఉంటుందని ముసిపట్ల లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి.సి సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షులు తిరుపురం రాంచందర్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ స్వామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్, మరియు బి.సి నాయకులు తిరుపురం శ్రవణ్ కుమార్, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఏ ఉద్యోగ కైనా బదిలీ తప్పనిసరి ...

**విధులు సక్రమంగా నిర్వహించినప్పుడే గుర్తింపు .**

**... సర్పంచ్ అందే స్వరూప ఎంపీటీసీ అందే స్వప్న ...**

**సూర్య చిగురు మామిడి**

చిగురుమామిడి మండలం ఇందుర్తి జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలు విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడుకోలు సమావేశం సోమవారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు జయప్రభ అధ్యక్షతన నిర్వహించారు. ఐదు సంవత్సరాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన లక్ష్మణరావు ఉపాధ్యాయురాలు సంగీత ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ముకుంద రెడ్డి అక్రమ్ లు బదిలీల వెళ్లగా సోమవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ అందే స్వరూప ఎంపీటీసీ అందే స్వప్న ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులతో కలిసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయు లను ఘనంగా శలువాళ్లతో సన్మానించి మెమొంటోలను అందజేసి వారి సేవలను కొనియాడారు ఏ ఉద్యోగి అయినా బదిలీ తప్పనిసరి ఉంటుందని ఎక్కడ వెళ్లిన విధులు సక్రమంగా నిర్వహించినప్పుడే ఇలాంటి గుర్తింపు లభిస్తుంది అని అన్నారు. బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయురాలు జయప్రభ కూడా ఇలాగానే విద్యార్థులను తీర్చిదిద్ది స్కూలుకు పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ఉస్మాన్ లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి తిరుపతి అరిఫ్ పవన్ రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పెన్షనర్లకు హైదరాబాద్ నిమ్స్ లో అవుట్ పేషెంట్ పరీక్షలు ఉచితం.

**సూర్య జగిత్యాల టౌన్**

ఉద్యోగులకు, పెన్షనర్లకు హైదరాబాద్ లోని నిమ్స్ లో అవుట్ పేషెంట్ చికిత్సలు, పరీక్షలు ఉచితంగా చేయించుకునే సౌకర్యం ఉందని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ సమాచారం కోసం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిమ్స్ లో మూడు బ్లాక్స్ ఉన్నాయి. 1.మేన్ బ్లాక్ (ఓ.పి.డి.బ్లాక్),2.మిలీనియం బ్లాక్,3.స్పెషాలిటీ బ్లాక్. మీ సమస్యలను బట్టి వెళ్లాలనుకున్న బ్లాక్ నకు ఈ.హెచ్.ఎస్.కార్డును ఏ4 సైజ్ జిరాక్స్ తీసుకు వెళ్ళి ఈ.హెచ్.ఎస్.కౌంటర్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొని వారిచ్చిన ఓ.పి.కార్డుతో డాక్టర్లను కలవాలి.ఆ డాక్టర్స్ రాసిచ్చిన ఇన్వెస్టిగేషన్ టెస్ట్ లను మళ్ళీ అదే బిల్డింగ్లో ఈ.హెచ్.ఎస్.కౌంటర్ కు వచ్చి ఈ.హెచ్.ఎస్.బిల్లింగ్ చేయించి ఆయా పరీక్షలను ఉచితంగా చేయించుకునే వీలుంది.రిజిస్ట్రేషన్ ద్వారా ఒక పేషంట్ కు ఇవ్వబడే సి.ఆర్.నెంబర్ భవిష్యత్ లోనూ ఆ నెంబర్ ద్వారానే ఓ.పి.కార్డు రెన్యూవల్ జరుగుతుంది. మెడిసిన్స్ ఉచితంగా కావాలనుకుంటే ఖైరతాబాద్ వెల్ నెస్ సెంటర్ కు వెళ్లి తీసుకోవాలన్నారు.

## వికాసి భారత్ సంకల్పయాత్ర

**సూర్య ఎండపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామంలో సోమవారం వికాసి భారత్ సంకల్ప యాత్ర పేరుతో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బిజెపి జాతీయ ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎస్ కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో కొండాపూర్ సర్పంచ్ తాటిపర్తి రాజవ్వ, బిజెపి మండల అధ్యక్షుడు రావు హనుమంతరావు, కొత్తపేట సర్పంచ్ రాంబాబు, లక్ష్మణ్, బుద్దే బాపు, ఈర్ల నవీన్, నాగరాజు, సంతోష్, రమేష్, మహేష్, నవీన్, రవి, బాపన్న, తిరుపతి, లక్ష్మీనారాయణ, రమేష్, వంశీ, రఘువరన్, వినోద్, నవీన్ పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తో జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీప దాస్ మున్షి ని హైదరాబాద్ లో సోమవారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యం, 6 గ్యారంటీ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు.

## ఘనంగా శ్రీ సరస్వతి మాత విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య,రాయికల్**



మండలంలోని చెర్ల కొండాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శ్రీ సరస్వతి మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు సోమవారం ఘనంగా జరిగాయి.గ్రామ మాజీ సర్పంచ్ అల్లకొండ సుదర్శన్ పాఠశాలలో సరస్వతి మాత విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి దాతగా ముందుకు రావడంతో పాఠశాలలో గ్రామ నాయకుల ఆధ్వర్యంలో అర్చకుల వేద మంత్రోచరణాల మధ్య విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల రాజ్యలక్ష్మి లక్ష్మీనారాయణ,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మానాల వెంకటేష్,ప్రధానోపాధ్యాయులు నరేష్, ఉపాధ్యా యులు జితేందర్, శ్రీకాంత్, అనూష,రాణి, గ్రామ నాయకులు ఆకుల రాజేంద్రర్, దేవుని నారాయణ, పల్లికొండ రమేష్, జేగసంద్రపు ధర్మపురి, ఎర్రోజు ప్రవీణ్, ఘుడికే సంతోష్, నారాయణ, బూపతి హరీష్, బెల్లాల రాజేంధర్ పాల్గొన్నారు.

## గోదావరి నదిలో గుర్తుతెలియని శవం లభ్యం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రామగుండం మండలం గోలివాడ గోదావరి నది లో సోమవారం గుర్తు తెలియని శవం లభ్యమయింది. మృతుడి వయసు అందాధా 40 నుంచి 45 ఏళ్ల మధ్యన ఉంటుందని ఒంటిపై నీలు రంగు టీ షర్టు నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని మెడలో నలుపు రంగు తయాత్తు, ఎత్తు సుమారు 5.4, రంగు చామన చాయ, గుండ్రని ముఖంతో ఉందని ఆచూకీ తెలిసిన వారు 8712656527, 8712656524 నెంబర్లలో సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు.



## సిరిసిల్ల జిల్లా పోరాట సమితి అధ్యక్షునిగా రమేష్

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వడ్డెర హక్కుల పోరాట సమితి అధ్యక్షునిగా గోగుల రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు సూర్య దేవరాజు ప్రకటించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్బు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సూర దేవరాజు నూతన కార్యవర్గాన్ని ప్రకటిం చారు.వడ్డెర హక్కుల పోరాట సమితి అధ్యక్షునిగా గోగుల రమేష్,వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులుగా దండగుల తిరుపతి,దారంగుల ఎల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా యాపకాయల సంతోష్,కార్యదర్శిగా బత్తుల అశోక్ లను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు.వడ్డెర సంఘాన్ని బలోపేతం చేసేందుకు మండల స్థాయి కమిటీలను వేయను న్నట్లు అన్నారు.ఒడ్డేరులు అన్ని రంగాల్లో రాణించాలని,వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చుటకై ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని సూర దేవరాజు అన్నారు.

## క్యాలండర్ ఆవిష్కరణ

**సూర్య వేములవాడ**



కాంగ్రెస్ పార్టీ నాయకుడు దూది శ్రీనివాస్ రెడ్డి తయారు చేయించిన క్యాలెండర్ ను సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ లో ఆయన నివాసంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేసేందుకు ముందంజలో ఉండాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెస్ కార్యాలయం ప్రారంభం

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలో సోమవారం సెస్ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనను సెస్ డైరెక్టర్లు, అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు మాధవి, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు అరుణ, సెస్ చైర్మెన్ రామారావు, సెస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

**సూర్య గన్నేరువరం**



గునుకుల కొండాపూర్ లో గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన చోక్కల ఎంకవ్వ, ఊట్ల పోచవ్వ కుటుంబాలకి నందికొండ ట్రస్టు నిర్వాహకులు నందికొండ తిరుపతి రెడ్డి 25 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగంపల్లి జ్యోతి, బాలరాజు మానకొండూర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ తాళ్లపల్లి రవికుమార్ గౌడ్, నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్, మల్లయ్య, సంపత్, మహేష్ పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయానికి ఎన్ ఆర్ ఐ 25వేల విరాళం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మునిసిపల్ పరిధిలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అభివృద్ధి కోసం అమెరికాలో స్థిరపడిన డా :సామల మల్లికార్జున్- అర్చన దంపతులు 25,116 రూపాయల విరాళాన్ని తన తల్లి సామల అమృతమ్మ,,సోదరులు సామల నాగరాజు,సామల తిరుపతి చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోడిగే వెంకటేష్, మాజీ మార్కెట్ చైర్మన్, శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్,గాండ్ల లక్ష్మణ్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# సర్వజనుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం.

## - కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం. - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రాష్ట్రంలోని నిరుపేద,పేద మధ్యతరగతి సర్వజనుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన కొనసాగిస్తుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు కు స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి పూలమాల శాలువాలతో సత్కరించారు. మండలంలోని ఆయా కుల సంఘాల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువ సంఘాలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ మొన్నటి శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానన్నారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. అనంతరం పెద్ద రాతి పల్లిలో పశు వైద్య ఆసుపత్రి చిదిలావస్తకు చేరిందని నూతన భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ఆ గ్రామ సర్పంచ్ ఓరుగంటి కొమురయ్య గౌడ్ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్. మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, నాయకులు ఈద సత్యనారాయణ రెడ్డి, ఓరుగంటి కొమురయ్య గౌడ్, రావి సదానందం, బంగారు రమేష్, అల్లం దేవేందర్, బాల సమ్మయ్య, మాదాసు సతీష్, పొట్యాల మొండయ్య, రానవెన శ్రీనివాస్, పోచాల సదానందం, మొగిలి సదానందం, అటికం, శంకర్ గౌడ్,ఎండి కలిముద్దీన్, పోలు దాసరి స్వామి, గీసరాజు,మేడి అశోక్ గౌడ్,రానవేన క్రాంతి, కాల్వ వేమారెడ్డి, సబ్బని రాజమల్లు, సోన్నాయి టెంకం శివరామకృష్ణ, నేదురు రమేష్, రానవెన రవి, పల్నాటి రాజిరెడ్డి, ఆవుల రాములు, పాల రాజేశం, తాండ్ర సురేష్, మహిళలు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ సమస్యల పరిష్కారానికై డి.ఈ.వో కు వినతి సమర్పించిన పండిత పరిషత్తు

**సూర్య,రాయికల్**



రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పండిత పరిషత్ ఉపాధ్యాయుల ఆత్మగౌరవ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ పండిత పరిషత్ నాయకులు జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అలాగే రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు 1927 సంఘం జగిత్యాల జిల్లా శాఖ క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.యు.పి.పి.టి జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దండె రాజేందర్,వేల్పుల స్వామి యాదవ్ డి.ఈ.వో కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భాషా పండితులు ఇరువది ఐదు సంవత్సరాలు గా స్కూల్ అసిస్టెంట్ లతో సమానంగా పని చేస్తూ, సమాన పనికి సమాన వేతనం సమాన గౌరవం పొందక ఆత్మ గౌరవం చంపుకొని పని చేస్తూ వెట్టి చాకిరి శ్రమదోపిడి కి గురౌతున్నారని ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల్లో గ్రేడ్ భాషాపండిత వ్యవస్థను రద్దుచేయాలని,భాషా పండితుల చేసిన 1/2005 చట్టాన్ని ఉపసంహరించుకోవాలని,భాషా పండితుల ఆత్మగౌరవ సమస్యలు పరిష్కరించి, పండితులందరికి పదోన్నతులు కల్పించాలని కోరినట్లు వారు తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరించిన డి.ఈ.వో కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కటుకం నరేందర్,సంద రాజేందర్,వల్లంపట్ల గిరీష్ కుమార్,చంద సత్యనారాయణ,రాజేశం,శ్రీకాంత్, సయీద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## భాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### - ఎబివిపి డిమాండ్

**సూర్య - సుల్తానాబాద్**

మండలంలోని భూపతిపూర్ గ్రామంలోని కేజీబీవీ లో పాము కాటుకు గురైన ఏడవ తరగతి విద్యార్థిని అమూల్య కు న్యాయం చేసి సకాలంలో ప్రథమ చికిత్స అందించని భాధులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో కేజీవిపి ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ మాట్లాడుతూ కేజీవీపీ లో విద్యార్థినిలకు కనీస మౌలిక వసతులు కల్పించడం లేదని, బెడ్స్, టాయిలెట్స్ సరిపోక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇటీవల నాల్గు రోజుల క్రితం అమూల్య అనే విద్యార్థినికి పాము కాటుకు గురైతే హాస్టల్ అధికారులు పట్టించుకోలేదని, ఆమెకు సకాలంలో చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించిన, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలోనీ వివిధ ప్రభుత్వ గురుకుల హాస్టల్స్ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడు తున్నాయని, సమస్యలను పరిష్కరించే వరకు ఏవిపి ఆధ్వర్యంలో పోరాడుతామని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యతిరాజ్ అజయ్, ఎబివిపి నాయకులు విష్ణుభక్తుల రిషి, శ్రీనివాస్, వినయ్, అరవింద్, సిద్ధార్థ, శివకుమార్, ఆకాష్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో శ్రీరామ స్వర్శ అక్షింతలు 70 శాతం వితరణ పూర్తి

**సూర్య, సెంటినరీ కాలనీ**



అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ స్వర్శ అక్షంతలు రామగిరి మండలంలో 70 శాతం వితరణ పూర్తి అయిందని శ్రీరామ క్షేత్ర ట్రస్ట్ రామగిరి మండల్ సంయోజక్ అధ్యక్షుడు ధీరజ్ కృష్ణ, సహ యోజన కొత్త కమలాకర్ తెలియజేశారు. మరిన్ని గ్రామాల్లో ఇంకో రెండు రోజుల్లో పూర్తవుతుందని తెలియజేశారు. ప్రతి హిందూ సోదరుడు ఈ నెల 22 వ తేదీ నాడు తప్పకుండా శ్రీరామ విజయ మంత్రం మంత్రస్మరణతో అక్షంతలు తలపై వేసుకోవాలని తెలిపారు. 14 వ తేదీ నాడు ప్రతి గ్రామంలో ఉన్న ఆలయాన్ని శుభ్రం చేయాలని పిలుపునిచ్చారు. రామగిరి మండలంలోని ప్రతి ఆలయంలో 22 వ తేదీ నాడు భజన కార్యక్రమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీలను కోరారు.

## ఘనంగా భూమా నాగిరెడ్డి 60వ జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ లో...రాకింగ్ స్టార్ మంచు మనోజ్ బాబు యువసేన అధ్యక్షుడు కరీంనగర్ కాడిపెల్లి సుమన్ బాబు అధ్వర్యంలో స్వర్గీయ భూమా నాగిరెడ్డి 60వ జయంతి పురస్కరించుకొని స్థానిక హాస్పిటల్లో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాండ్ల మోహన్, కోలేటి శివ, దొనికన అఖిల్, జంగపల్లి సారయ్య, నగునూరి నర్సయ్య, మల్యాల తిరుపతి, ఇక్బాల్, మెడగొని విజయ్, పెంద్యాల రాజు, మల్యాల మహేష్, లల్లు, కొమ్ము శీను, రేవెల్లి శివ, కౌన్సిలర్ రాజు, మనోహర్, తోకల నాగరాజ్, మల్యాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్ కాలుష్యం పట్ల అధికారుల విచారణ

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంలోని మార్కెట్ కాలనీలో ఓ రైస్ మిల్ వల్ల జరుగుతున్న కాలుష్యం కట్ల రాష్ట్ర కాలుష్య నియంత్రణ అధికారులు సోమవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కాలుష్య నివారణ అధికారిని ఇ.కనక జ్యోతి ఆధ్వర్యంలోని సిబ్బంది కాలనీలో మరియు రైస్ మిల్ వద్ద కాలుష్య కొలత పరికరాలను ఏర్పాటు చేసి, విచారణ నిర్వహించారు. గాలిలో కాలుష్య కారకాల శాతాన్ని లెక్క కట్టి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా రైస్ మిల్ యాజమాన్యం ప్రవర్తిస్తే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కాగా రైస్ మిల్ వెదజల్లే పొగ,దుమ్ము ధూళి ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సంబంధిత అధికారులకు కాలని వాసులు మొరపెట్టుకున్నామని, తమకు న్యాయం చేయాలని అధికారులను కోరినట్లు కాలనీ యూత్ సంఘం నాయకులు పాలేపు జీవన్ తెలిపారు.





## సహకార సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య,రాయికల్**

మండలంలోని భూపతిపూర్ సహకార సంఘం యందు పాలకమండలి సభ్యులు క్యాలెండర్ 2024 ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ లో సహకార సంఘం యొక్క అభివృద్ధి,బ్యాంక్ అందిస్తున్న సేవలు పొందుపరచడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భూపతిపూర్ సర్పంచ్ చంద్రశేఖర్, సొసైటీ వైస్ చైర్మన్ నాగుల మల్లయ్య గౌడ్, డైరెక్టర్లు కోసరి మహేష్,అంజిత్,కొమ్ము గంగా రాజం,గంగరాజు,భారతి శేఖర్ రెడ్డి,సంఘ కార్యదర్శి చంద్రశేఖర్,సిబ్బంది రాజేష్,రంజిత్ కుమార్,అంజిత్,నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన బిజెపి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

**సూర్య అర్బన్ (జగిత్యాల)**



జగిత్యాల జిల్లా రూరల్ మండలం అంతర్గం గ్రామానికి చెందిన బీజేపీ రూరల్ మండలం ఉపాధ్యక్షుడు అబ్బడి సోమేశ్వర్, భావన దంపతులకు కుమారుడు జన్మించగా ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి వారి గృహానికి వచ్చి చిన్నారిని ఆశీర్వదించారు. అబ్బడి సోమేశ్వర్ ప్రస్తుతం ఆర్మూర్ నియోజకవర్గ బీజేపీ ఫుల్ టైమర్ గా పని చేస్తున్నాడు. ఎమ్మెల్యే వెంట బిజెపి నాయకులు తిరుపతి రెడ్డి ,కర్మ రమేష్, సాయికృష్ణ, బొల్లారపు అజయ్ ,శ్రీకాంత్, సింధు తదితరులు ఉన్నారు.

## పట్టణంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

### - మున్సిపల్ కమిషనర్ కి కాంగ్రెస్ నాయకుల వినతి

**సూర్య, రాయికల్**



రాయికల్ మున్సిపల్ పట్టణంలో మురికి కాలువల వెంబడి పారిశుద్ధ్యం లోపించి,నీటి నిల్వలు ఉండడంతో దోమలు విపరీతంగా పెరిగిపోయాయని, వాటిని నివారించడానికి తక్షణమే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. రాయికల్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో మురికి కాల్వల వెంబడి పారిశుద్ధ్యం లోపించి దోమలు,ఈగల బెడద ఎక్కువ కావడంతో,ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని అధికారులు వెంటనే స్పందించి దోమల నివారణ కోసం ఫాగింగ్ చేపట్టాలని, అలాగే మురికి కాలువల వెంబడి క్లోరినేషన్ చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ వెంకట్ కి కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,పట్టణ యూత్ అధ్యక్షులు బత్తిని నాగరాజు,మండల నాయకులు ఏద్దండి దివాకర్ రెడ్డి,కాసవేణి రాజేష్ యాదవ్,కడకుంట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

**సూర్య బోయినపల్లి**



బోయిన్ పల్లి మండలంలోని కోరెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు రోమాల రవీందర్ కుమారుడు రోమాల క్రాంతి కి ఇటీవల ఆపరేషన్ కాగా ఆయనను మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్ రావు పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కోరం సింగిల్ విండో చైర్మన్ తీపి రెడ్డి కిషన్ రెడ్డి మరియుగ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న నిజాయితిగూడెం గ్రామపంచాయతీ భవనం

**- సుందరంగా భవన నిర్మాణం - 5లక్షల వరకు సొంత నిధులను వెచ్చించిన సర్పంచ్ మురళీధర్**

**సూర్య - మానకొండూర్ :**
పరిపాలన సౌలభ్యం లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే అందులో భాగంగా మానకొండూరు మండలంలోని నిజాయితీ గూడంలో 980 మంది జనాభాతో నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటయింది.కాగా సొంత భవనం కల సహకారం ఐదు సంవత్సరాలకు నెరవేరింది. నూతన గ్రామపంచాయతీకి ప్రథ మంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బొల్ల మురళీధర్ గ్రామపంచాయతీని సుందరంగా అన్ని హంగులతో నిర్మించారు.
సర్పంచ్,కార్యదర్శికి ప్రత్యేక గదులతోపాటు రికార్డుల గది, గ్రామ అభివృద్ధి పై సమీక్ష



సమావేశాలు ఏర్పాటు చేసుకొనుటకు ఓ మినీ హాల్ ను ఏర్పాటు చేశారు. ఈజీఎస్ నిధుల ద్వారా 20 లక్షలు, సిడిపి ద్వారా మూడు లక్షలు, మరో రెండు లక్షల రూపాయలు దాతల సహయంతో విరాళంగా నిధులు గ్రామపంచాయతీకి అందించారు. అయినప్పటికీ నిధులు సరిపోకపోవడంతో గ్రామ సర్పంచ్ బొల్ల మురళీధర్ ఐదు లక్షల రూపాయల వరకు తన సొంత నిధులు వెచ్చించి గ్రామపంచాయతీ నిర్మాణం పూర్తి చేశారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పని అంటేనే నాలుగు పైసలు వెనకేసుకునే నాయకులు ఉన్న ఈ రోజుల్లో తన గ్రామం కోసం గ్రామపంచాయతీ భవనానికి తన జేబు నుంచి డబ్బులు వెచ్చించాడని గ్రామ సర్పంచిని గ్రామ ప్రజలు అభినందించారు. కాగా ఈనెల 10వ తేదీ బుధవారం రోజున రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతులమీదుగా నూతన భవనం ప్రారంభం కానున్నట్లు సర్పంచ్ బొల్ల మురళీధర్ మీడియాకు తెలిపారు.

## మహిళలకు సర్టిఫికెట్ల ప్రధానం

**సూర్య, హుజురాబాద్**



స్పందన సేవ సొసైటీ ఆధ్వర్యంలో హుజురాబాద్ లో రోలింగ్, పాలిషింగ్, డ్రై క్లీనింగ్ లలో శిక్షణ పొందిన మహిళలకు సోమవారం నాబార్డ్ అధికారులు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నాబార్డ్ ఏజీఎం జయ ప్రకాష్ మాట్లాడుతూ మహిళలు ఈ శిక్షణ పొందడం ద్వారా ఆర్థికంగా ఎదుగుతారని, వారి కుటుంబాన్ని పోషించుకోవడానికి ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. బ్యాంకు వారి ద్వారా వచ్చే రుణాలను క్రమబద్ధీకరణంగా మళ్ళీ వారికి కడుతూ వాటిని వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వారికి స్టైఫండ్ చెక్కులను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పందన సేవా సొసైటీ సభ్యులు గౌతమి కో ఆర్డినేటర్ సునీల్, ట్రైనర్ పులుగు లత రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## విద్యుత్ బకాయి విషయంలో అశ్రద్ధ వద్దు

**౨ ట్రాన్స్ కో ఎస్ఈ గంగాధర్**

**సూర్య, హుజురాబాద్**



విద్యుత్ శాఖలో పేరుకుపోయిన విద్యుత్ బకాయిలను వసూలు చేయడంలో అశ్రద్ధ వద్దని కరీంనగర్ ట్రాన్స్ కో ఎస్ఈ గంగాధర్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో విద్యుత్ శాఖ అధికారులు ఉద్యోగులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్ అందించాలని ఆయన అన్నారు. హుజురాబాద్ డివిజన్ లో ఉన్న విద్యుత్ బకాయిల వసూలు విషయంలో సంబంధిత ఉద్యోగులు అశ్రద్ధ చూపరాదని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డిఈ లక్ష్మారెడ్డి, ఏడిఈ శ్రీనివాస్, ఏఈలు వీరాచారి, శ్రీనివాస్, రవీందర్, ఆంజనేయులు, సంపత్ రెడ్డి, కుమార స్వామి తో పాటు సబ్ డివిజనల్ పరిధిలోని విద్యుత్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్టేట్ బెస్ట్ టీచర్ గా కండ్లి శిరీష

**సూర్య వీర్నపల్లి**



సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల్లో భాగంగా సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కండ్లి శిరీష స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. నిన్నటి రోజు హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో పంచాయతీరాజ్ అండ్ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆమె అవార్డు తీసుకున్నారు. వీర్నపల్లి మండలంలోని జవహర్లాల్ నాయక్ తండ గ్రామంలోని ఎంపీపీఎస్ బంగిరెడ్డి తాండా ప్రధానోపాధ్యాయులు గా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కృషి చేయడం పట్ల ఆమెకు అవార్డు లభించింది. అవార్డు రావడం పట్ల గ్రామ సర్పంచ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## నేరాల నియంత్రణకు సహకరించాలి

**సూర్య కోనరావుపేట 01**



గ్రామాల్లో జరుగుతున్న నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోనరావుపేట ఎస్సై ఆంజనేయులు సూచిం చారు.
సోమవారం కోనరావుపేట మండలం మరిమడ్లలో గ్రామస్తులతో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు.రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగ పడుతుందన్నారు.గ్రామాల్లోని ప్రతి ఇంటి యాజమాని భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్ల అశోక్,ఉపసర్పంచ్ చంద్రమౌళి,గ్రా మస్తులు పాల్గొన్నారు.

## రామాజీపేట లో ప్రధానమంత్రి వికసిత్ భారత్ కార్యక్రమం

**సూర్య,రాయికల్**



మండలంలోని రామాజీపేట గ్రామంలో ప్రధానమంత్రి వికసిత్ భారత్ కార్యక్రమంను సోమవారం నిర్వహించారు. అంగన్వాడి సూపర్వైజర్ వికాసిత్ భారత్ యొక్క ముఖ్య లక్ష్యాలను ప్రజలకు వివరించి చెప్పారు.ఇట్టి పథకం ద్వారా లబ్ధి పొందే విధానం గూర్చి అవగాహన కల్పించారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమాదేవి, ఉపసర్పంచ్ హరీష్ రావు, ఎంపీటీసీ మహేష్,వార్డు మెంబర్స్ ఆనంద్, గంగాధర్, అంగన్వాడీ టీచర్స్, ఆశవర్కర్లు, మహిళా సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ ని సన్మానించిన రెడ్డిపల్లి సర్పంచ్

**సూర్య, వీణవంక**



ఇటీవల పోలీస్ శాఖలో జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా వీణవంక ఎస్ఐ గా వంశీ కృష్ణ వచ్చారు. సోమవారం రెడ్డిపల్లి సర్పంచ్ పోతుల నర్సయ్య మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట ఎంపీటీసీ లక్ష్మి - భూమయ్య, వార్డ్ మెంబర్ రాజయ్య, రెడ్డిపల్లి బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఇట్టవేన రాజయ్య, మండల వికలాంగుల సంక్షేమ సంఘ అధ్యక్షులు పైడిమల్ల శ్రీనివాస్, కటుకోజుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబు గెలుపుతో వేములవాడకు పాదయాత్ర

**- పెద్దపల్లి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య**

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీధర్ బాబు అధిక మెజార్టీతో గెలుపొందగా అడవి శ్రీరాంపూర్ గ్రామం నుండి రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల వేములవాడ ప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి పాదయాత్ర చేస్తున్నారు. తెలంగాణ ఐటీ, భారీ పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వీరాభిమాని మద్దెల రాజయ్య మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు కృషిచేసి దుద్దిల్ల శ్రీధర్ బాబు గెలుపులో తన వంతు కృషి చేసి శ్రీ రాజరాజేశ్వర స్వామి (వేములవాడ) ఆలయానికి పాద యాత్రతో బయలుదేరి మొక్కులు చెల్లించుకొని, తలనీలాలు సమర్పిం చుకోవడానికి బయలుదేరాడు. అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని తన సొంత ఇంటి వద్దకు వెళ్లి శాలువాతో పూల మాలతో సత్కరించి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ మద్దెల రాజయ్యను అభినందించి, పూలమాలవేసి, శాలువాతో సత్కరించి, జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్యని శివకుమార్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజిద్ పాష, అడవి శ్రీరాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీ స్పందన

**సూర్య ధర్మపురి**



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన సహకారం తో స్థానిక ఎస్ హెచ్ గార్డెన్స్ లో సోమవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. ఉచిత వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగనబట్ల దినేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీమతి వేముల నాగలక్ష్మి ప్రారంభించారు. ధర్మపురి, పక్క గ్రామాలవారు ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 300 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందులో 80 మందిని మోతే బిందు కంటి పొరలు వున్నవారిగా రేకుర్థి డాక్టర్లు గుర్తించారని, వీరిలో 32 మందిని ఉచిత బస్సు సౌకర్యం తో ఉచితంగా ఆపరేషన్లు చేయడానికి రెకుర్తి కి పంపించినట్లు తెలిపారు. వారికి మంగళవారం ఆపరేషన్ చేసి బుధవారం రోజు ధర్మపురికి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. మిగతా వారిలో 30 మందిని అదేరోజు ఆపరేషన్ కు పంపిస్తామని, ఇంకా మిగిలిన వారిని రేకుర్తి డాక్టర్లు టైం ఇచ్చిన ప్రాకారము వారికి కూడా పంపించి ఆపరేషన్ చేపిస్తామని తెలిపారు. ధర్మపురి క్లబ్ పక్షాన ఇప్పటివరకు 600 వందల పై చిలుకు మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి లయన్స్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, సభ్యులు, కార్యవర్గం పాల్గొన్నారు.

## ఎస్ఐ ని సన్మానించిన పలువురు నాయకులు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి ఇటీవల బదిలీలో నూతన ఎస్ఐ గా వంశీకృష్ణ వచ్చారు. కాగా సోమవారం మర్యాదపూర్వకంగా ఎస్సి సెల్ మండల ప్రెసిడెంట్ మదాసి సునిల్, టీపీసీసీ మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, సాగర్, అఖిల్, ప్రవీణ్, రజని, చంద్రకాంత్, బబ్లు అలాగే శ్రీరాముల పేట కాంగ్రెస్ నాయకులు కురిమిండ్ల సమ్మయ్య, చుక్కల శ్రీనివాస్, ఇట్టవేణి రాజయ్య, రెడ్డిపల్లి దేవునూరి శ్రీనివాస్ లు వేర్వేరుగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు.

## దళిత బంధు పథకాన్ని కొనసాగించాలి

**౨ ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్**

**సూర్య, హుజురాబాద్**



దళితుల అభ్యున్నతి కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దళిత బంధు పథకం కొనసాగించాలని, రెండో విడత నిధులను మంజూరు చేయాలని ఆయన కోరారు. పెండింగ్ లో ఉన్న దళిత బంధు యూనిట్లను మంజూరు చేయాలని ఆయన అన్నారు.

## నిజాలను నిర్భయంగా రాసి ప్రజలకు అందించేదే "సూర్య దిన" పత్రిక

**- తహసీల్దార్ ఆర్ శేఖర్**

**సూర్య వెల్గటూర్**



అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను వెలుగు తీయడంలో "సూర్య దినపత్రిక" ముందుంటుందని స్థానిక తహశీల్దార్ ఆర్ శేఖర్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో "సూర్య దినపత్రిక" క్యాలెండర్ మండల సూర్య విలేకరి కిరణ్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కే గంగాధర్,సీనియర్ అసిస్టెంట్ అన్వేష్, జూనియర్ అసిస్టెంట్ లు స్వప్న,రజిత,ధరణి ఆపరేటర్ సతీష్,మీసేవ కంప్యూటర్ ఆపరేటర్ మహేందర్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.